భక్తులు

జీవిత చరిత్ర

భక్త అక్క మహాదేవి


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120034218

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

భక్త అక్క మహాదేవి

రచయిత :

విద్యార్ణవ, సాహిత్య సరస్వతి,

నూతలపాటి పేరరాజు

Phone 21907

శైవసాహిత్య పరిషత్ శ్రీశైలం

అరండల్ పేట 7వ లైను, గుంటూరు-2.

మున్నుడి

ద్వాదశ జ్యోతిర్లింగములలో నొక్కఁడై జగత్ప్రసిద్ధి గాంచిన శ్రీశైలమల్లికార్జునుని మనసార ధ్యానించి, భక్తి మెయి సేవించి, సంసారసాగర ముత్తరించి, మోక్ష మొందిన మహాభక్తు లెందఱో కలరు. వారి సంగ్రహ చారిత్ర కుసుమముల నేర్చి, మాలగాఁ గూర్చి, మల్లికార్జునుని కర్పింపఁ దలంపుగొని, నే నీ 'భక్తఅక్కమ్మ' కథను ద్వితీయ కుసుమముగాఁ గైకొంటిని.

భక్తాళి సులభశైలిలో రచింపఁబడిన యీ చిఱు పొత్తమునుజదివి, భక్తిపీయూషమునుగ్రోలి, తరింతురు గాక !

—రచయిత.

ఏ దేవునకు శిఖరేశ్వరంబశ్రాంత
లాలిత క్రీడాచల స్థలంబు
శివ నే వేల్పు క్రీడించు కేళాకూళి
తరళ తరంగ పాతాళగంగ
ఏ దేవునకుఁ గూర్మి హేళాకళావతి
భ్రమరాంబ భవ్య ప్రభాకరంబు
భైరవాదిక్షేత్రపాలక ప్రవరులు
ప్రవహారిఁ జరింతు రే భవ్యమూర్తి

నట్టి శ్రీమన్మహాదేవు నసుఁగుపురము
గూఢసంజీవనీవని, కుంజపుంజ
వర్ధితోన్నిద్ర కల్పద్రువాపి కూప
భర్మహర్మ్యోన్నతంబు - శ్రీపర్వతంబు.

శ్రీశైలము శ్రీశైలము
శ్రీశైలంబనెడు పుణ్యశీలుని మదిలో
నాశైలజాధి నాథుఁడు
శ్రీశైలనివాసుఁ డుండుఁ జేతః ప్రీతిన్.

—శ్రీ పర్వతపురాణము.
[శివనాధార్య ప్రణీతము]

భక్త అక్కమహాదేవి

దక్షిణభారతమున 'ఉడుతడి' యను గ్రామము కలదు, అచ్చటి నైసర్గికస్వరూపము చూపఱకు నయనానందకరముగా నుండును. చుట్టును పెట్టనికోటలై యొప్పు పర్వతమాలికలును, వానినుండి స్రవించు సెలయేళ్ళ ప్రవాహములును, వివిధపుష్ప, ఫల వృక్షములతో నిండిన యుద్యానములును చూడమనోహర ములై భూతలస్వర్గమనిపించును.

పండ్రెండవ శతాబ్ది ప్రారంభమున నా ప్రాంతమున జైన-వైష్ణవమతములు రెండును బాగుగా వేఱుపాఱి, జనులలో నైకమత్యము లేక, ద్వేషభావము నానాటికి పెచ్చు పెరిగి, అరిష్టమునకు దారితీసెను. అప్పు డడుగంటుచున్న వీర శైవమును పునరుద్ధరించుకొఱకు 'బాగేవాడి'లో బసవేశ్వరుడు 'సంగమనాథు'నకు తనయుడై జనించెను.

ఆ కాలమున ఉడుతడి ప్రాంతమును కౌశికుడను రాజు పాలించుచుండెను.

ఆతడు జైనమతావలంబియయ్యు పరమతద్వేషి కాక, ఎవరి మతధర్మములను వా రనుసరింపవచ్చునని ప్రజల నాజ్ఞా పించెను. అతని ధర్మపరిపాలనమును గాంచి, సర్వమతములవా రును కౌశికుని దైవస్వరూపునిగ భావించి, మనసార ప్రేమించు

చుండిరి. కౌశికుని ధర్మపాలనమునకు - సర్వమత సమత్వ బుద్ధికి - కారణము బసవేశ్వరుని బోధామృతమే!

సకల సంపదలకు - సకల వర్ణాశ్రమ ధర్మములకు - సకల మతములకును నెలవైన ఉడుతడి గ్రామమున నిర్మలశెట్టి యను బేహారి యుండు. అతడు శైవాచార సంపన్నుడు, శివభక్తిపరుడు. శివశరణుల నాదరించువాడు.

సుమతి యాతని అర్ధాంగి. ఆమె అన్నివిధముల పతికి దగిన సతి. ఇరుగు పొరుగువారికి తలలోని నాల్క. పరుల కష్టములజూచి ఓర్వలేనిది.

నిర్మలశెట్టి ఆ గ్రామమందొక చిన్న అంగడి పెట్టుకొని. దానితో సంసారయాత్ర సాగించుచుండెను. అతడెట్టి విషమ పరిస్థితులందును ధర్మపథమును తప్పినవాడు కాడు. మోసమెఱుగని వ్యక్తి, దైవమిచ్చిన దానితో తృప్తిపడువాడు. న్యాయమార్గమున నార్జించిన విత్తమునందు చాలభాగము శివశరణులకు వినియోగపఱచి, మిగిలినదానితో తన సంసారమును జరుపుకొనువాడు.

గుణగరిష్ఠులగు నా పుణ్యదంపతుల కన్నిసంపదలుండియు సంతాన సంపద కఱవయ్యెను. ఆ కొఱత తమ్ము వేధించుచున్నను తాము నమ్మిన పరమశివు డేనాటికైన తమకు సంతాన భిక్ష పెట్టకపోవునా? యని మిక్కిలి నమ్మి యుండిరి.

పిల్లలు దైవస్వరూపులని యెంచి యిరుగు పొరుగు బిడ్డలను చేరదీసి, వారి ముచ్చట ముచ్చటలను జూచి యానందించుచుండిరి. దానికి తోడుగ బసవేశ్వరుని ప్రబోధ మా దంపతుల హృదయఫలకముల గాఢముగ హత్తుకొని, వారి సచ్చరిత్రమునకు మరింత దోహదమొసగెను. నిర్మలశెట్టి సర్వ విధముల సార్థకనామునై పరగుచు ప్రజల ప్రీతి చూరగొనెను.

*　　*　　*　　*　　*　　*

ఒకనాడు కైలాసమున పార్వతీ పరమేశ్వరులకు జరగిన వాదోపవాద ఫలితముగ పార్వతీదేవి తామసికళ భూలోకమున వనవాసియను "మాయ" యను పేరితో మోహినీ మమకార నామకులగు దంపతులకు తనయగా పుట్టెను. అంతకుమున్న సుజ్ఞాని నిరహంకారులను శుద్ధసాత్విక దంపతుల పరిషునకు మెచ్చి, పరమేశ్వరుడు నిజాంశమున వారికి తనయుడుగా ప్రసాదించిన "అల్లము"ని గుణకు ప్రభునిగ చేసికొని, తన ప్రతిజ్ఞ నెగ్గింపుమని పార్వతి శాసించిన ఆజ్ఞననుసరించి, ఆ మాయావతి అల్లమునికడ కేగి, అతనిని పలు తెఱగుల మోహింపజేసి; అలమట పెట్టుటకుయత్నించి, విఫలయై కైలాసమునకేగి, తన ఓటమిని పార్వతికి నివేదించెను. ఆమె అందులకు సిగ్గుపడి తన సాత్విక కళను అల్లముని యనుగ్రహము పడసి తరించుకొనుటకు ధరణీస్థలికి బంప నుద్యు

క్తమై యందులకు దగిన క్షేత్రమును గూర్చి యోజించు చుండెను.

ఆ సమయమున నిర్మలశెట్టి దంపతులు సంతాన కాంక్షతో కుములుచుండిరి.

ఆ పుణ్య దంపతుల నిర్మల భక్తికి - సదాచార సంపత్తికి, సుచరిత్రకు మెచ్చి, పార్వతి, వారి మనోభీష్టమును దీర్ప నెంచి, తన సాత్త్విక కళను సుమతి గర్భమున నిలిపెను.

*　*　*　*　*　*

తోడనే సుమతికి నెల తప్పి గర్భ చిహ్నములు పొడ గట్టసాగెను. అది చూచి యామె భర్తకు దెలుప, నాత డమితానంద మొంది, యా పురాణ దంపతులను పెక్కురీతుల స్తుతించెను.

ఇరుగు పొరుగు అమ్మలక్కలును ఆమె ముఖ లక్షణములను గాంచి, ఆమె గర్భధారణ మొనరించెనని సంతోష పడిరి. ఆ వార్త క్షణకాలమున ఉడుతడి యంతయు పాకి పోయెను.

క్రమ క్రమముగా సుమతికి నెలలు నిండి, ప్రసవ వేదన ఆరంభమయ్యెను.

ఆనాడు శుక్రవారము - సూర్యాస్తమయ సమయము సుమతి శుభ ముహూర్తమున నొక్క చక్కని యాడు బిడ్డను గనెను.

నిర్మలశెట్టి యీ వార్త విని, తోడనే అంగడి మూసి వచ్చి, సంతోషమున నెల్లరకు చక్కెర పంచిపెట్టెను.

అంతనాతడు వీర శైవ మత ధర్మానుసార మా బిడ్డకు లింగధారణ మొనర్చి గురు చరమూర్తుల పాదోదకముతో మజ్జనము చేయించి, 'అక్కమహాదేవి' యని పేరిడి, అన్నదాన మొనర్చి, యెల్లరను సంతృప్తిపఱచెను.

జంగమాలు మున్నగు పెద్దలా బాల ముఖ లక్షణములను వీక్షించి, ఆ బిడ్డకు మహోజ్జ్వల భవిష్యత్తు కలదని నుడివి, దీవించి, చనిరి.

ఆ దంపతులా బిడ్డను కంటిని రెప్పవలె గాపాడుచుండ నా బాల దినదిన ప్రవర్ధమానయై, తన యాట పాటలతో తల్లిదండ్రులను సంతోష పెట్టుచుండును.

సుమతికి లేయింబడసిన ముద్దుబిడ్డను అంకతలమున జేర్చుకొని, యీ బాల యందమును కనులార జూచుటయెగాని, వేఱు పని లేదు. ఆమెకు సర్వస్వమాబిడ్డయే !

కార్తాంతికులు కొందఱా బిడ్డను గాంచి మీనమేషములు లెక్కించి 'ఈ బాల మహారాజ్ఞి యగు' ననిరి, మఱి కొందఱు 'దిగంత విశ్రాంతకీర్తి నార్జించు' ననిరి. ఇక కొందఱు 'స్త్రీలోకమున కాదర్శప్రాయ యగు' ననిరి

వారి మాటలువిన్న పిర్మశెట్టి మనసు పరిపరి విధముల పరుగిడసాగెను. లేక లేక కలిగిన మా యొక్క యాడు నలుసు పెరిగి పెద్దదై తనయిల్లు విడిచిపోయిన పిదప, తాను బ్రతుకుటెట్లని యోచింపదొడగును.

దానికి తోడుగ నొకనాడు సుమతికొక కలవచ్చెను అందు తమ ముద్దుబిడ్డకు వివాహవయసు ప్రాప్తించినట్లును, ఆ మామె యసమాన్య సౌందర్యమునకు తగిన వరుని వెదకుచున్నట్లును, తమ యింటిముందుగ జనుచున్న యొక విరాగినిగాంచి, తమతనయ యతనిని వెన్నంటి చనుచున్నట్లును కలగాంచి, యందలి శుభాశుభముల నెఱుగజాలక భీతిల్లి తోడనే యాస్వప్న వృత్తాంతమును తన భర్తకు దెలుప నాతడును దిక్కుదోపక పరితాప మొందసాగెను. అతడంగడికి పోయినప్పుడు మాత్రము వ్యాపారమగ్నుడై తనయ విషయము మఱచియుండును, భోజనముకొఱకు నింటికి వచ్చినప్పుడు మరల నా విషయము మనమున మెదల మొదలిడి బాధనొందును. ఇట్లాదంపతులు తమ తనయ భవితవ్యతను

గూర్చి పరిపరి విధముల రోదించుచు పరితాప మొందు చుండిరి.

తమకు తనయపుట్టిన వేళావిశేష మెట్టిదో గాని. వారి వ్యాపారము దినదినమునకు పాలపొంగు వలె నభివృద్ధి చెందుచుండెను.

దిన క్రియమున నిర్మల శెట్టి ధర్మ వర్తనము - వ్యాపార శక్తి - రాజు తెలిసికొని, అతడాతని మన్ననకు పాత్రుడయ్యెను. ఆ దంపతులు తీర్థంకరుని జన్మదినోత్సవమునకు రాజుచే నాహ్వానితులై, ముద్దుబిడ్డ - అక్కమహాదేవి నెత్తుకొని కొలువుకూటమున కేగిరి. కౌశిక మహారాజా దంపతులను తెస్సగా గౌరవించి, ఉచితాసనముల గూర్చుండజేసి, యా బిడ్డ సౌందర్యమును గాంచి యాశ్చర్యపడెను. అంత నిర్మలశెట్టి ప్రభునకు ఘనముగా కానుక లర్పించి సెలవుగైకొని, భార్యా సుతలను వెంటబెట్టుకొని యింటికేగెను.

నిరాడంబర జీవియై - భగవద్ధ్యాన తత్పరుడై - శివ శరణుల సేవాపరుడై యుండిన నిర్మలశెట్టికి ధనము కూడు కొలదిని నడతలో పరిణామము కలుగసాగెను. 'ధనమొచ్చిన - మదమొచ్చు'నను పెద్దల నుండి యుక్తినియెడ సార్థకమయ్యెను. భార్యయగునుమతి యందు మాత్రము మనుమంతయును మార్పు గలుగలేదు.

రాజాశ్రయము దొరకిన పిమ్మట, నిర్మలశెట్టి తన తనయ నొక కోటీశ్వరున కిచ్చి వివాహము చేయవలయునని మనమున నువ్విళులూరుచుండెను.

అక్కమ్మ బాల యయ్యు తన యింటికి వచ్చు శివ శరణులు నుడువు మాటలు వినుచు నెల్లప్పుడును శివ భజన యందు నిమగ్నయై యుండెడిది. తల్లి సద్గుణములన్నిటిని ఆ బాల పుణికి పుచ్చుకొనెను జనని కంత శ్రావ్యత కాబిడ్డ మంత్ర ముగ్ధయై యామెను తెప్పవాల్పక చూచుచు తానును అట్లె పాడ యత్నించుచుండెను. వయసు పైబడుకొలది ఆ బాల కుశాగ్రబుద్ధిని - మాటల నైపుణిని గాంచి యెల్లరు ముక్కుపై వ్రేలిడుకొనుచుండిరి.

3

ఆ నాడు అక్కమహాదేవి పుట్టిన దినము. నిర్మలశెట్టి బంధు మిత్రాదుల నందఱను విందునకు బిలిచెను.

కౌశిక మహారాజా సంగతి విని, ఆనాటి సాయంకాలము నిర్మలశెట్టి దంపతులు బిడ్డను పిలిచికొని తమ యింటికి రావలయునని వార్త నంపెను. తాను రాజు నాహ్వానమునకు ముదమొంది, తమ బిడ్డను బిలిచికొని రాజ గృహమున కేగిరి.

రాజా బిడ్డ సౌందర్యమును గాంచి నివ్వెరపడెను, సౌందర్యరాశి - విరాగికి దైవ స్వరూపిగను, కాముకునకు చక్కెర బొమ్మగను గన్పట్టుటయు లోకసహజము.

పుత్రితుడగు కౌశికుడా కనుగందు నెడ కామోద్రిక్తుడై యా బాలను తెప్పవాల్చక చూచిచూచి, ఎంతకును తనివి నొందక, ఆ బిడ్డను రాణివాసమునకు గొనిపోయి విరివిగా నుడుగర లిమ్మని దాదుల నాజ్ఞాపించెను.

రాజాజ్ఞ ననుసరించి వారు తోడ్తోడ నా బాలను అంతఃపురమునకు గొనిపోయి, ఆమె సౌందర్యమునకు దగిన యుడుపు లేర్చి, కూర్చి, అమూల్యాభరణములు పెక్కలలంకరించిరి. అంతలో కౌశికుడచ్చటికివచ్చి మోహాంధుడమిని నా బిడ్డ నెత్తికొని కఱవుదీఱ ముద్దాడి విడిచెను. ఆంత దాదులా బిడ్డను గొనిపోయి తల్లిదండ్రులకడ విడిచిపెట్టిరి.

తోడనే, మహారాజచ్చటికి వచ్చి, ఆ దంపతులను గాంచి, "శివభక్తులారా! మీ యనన్య సామాన్య భక్తికి మెచ్చి, పరమేశ్వరుడు మీకొక సౌగంధిక పుష్పమును ప్రసాదించెను. అది సామాన్య పుష్పముగాదు మహారాజులు కోరదగినది. అట్టి పుష్పమును బడసిన మీరు నిజముగా ధన్యులరు" అనెను.

ఆ వాక్యములందలి యంతరార్థమును మూఢులగు నా దంపతులు గ్రహింపజాలక 'ప్రభువుల దయ యని' యూరకుండిరి.

పార్వతీదేవి అపరావతారమై, నిగుఱుతో నిప్పువలె నున్న అక్కమహాదేవి ప్రభువు పలుకులందలి గూఢ భావమును క్షణములో గ్రహించి, యతని పాపబుద్ధికి మనమున జింతించి, దాదులు పెట్టిన బంగారు నగలలో నొక్కదానిని దీసి, రాజు పాదములకు దగులునట్లు విసరివైచెను, అది చూచినవారు బాల్యచేష్టయని నవ్విరి. కాని, ఆ బాల భావ మెఱిగిన కౌశికుడు మాత్రము విసుమంతయును నవ్వక, గంభీర వదనముతో నటనుండి మెల్లగా జాఱుకొనెను.

అంత నా దంపతులు బిడ్డను గైకొని యింటికేగి, జంగమారాధన గావించిరి భోజన సమయమున నా జంగములు అక్కమ్మ అవతారమూర్తి యని గుసగుసలు వోయిరి.

ఏదేని పనిపడి సుమతి శివపూజసేయు నాలసించిన - అక్కమ్మ సహింపజాలక, తోడనే తానమాడి, మడిగట్టుకొని శివపూజ చేయ మొదలు పెట్టెను.

ఆమె యలౌకిక చర్యలను - సంభాషణా క్రమమును చూచి విని కౌతూహలమున అనుదినము పెక్కండ్రు నిర్మల శెట్టి యింటికి వచ్చుచుండిరి. వారి రాకపోకల నారంభ మామె

శివపూజ కడ్డంకి యగుచుండెను. అది చూచి, అక్కమ్మ మాటాడట మానము వహించెను. ఆ మానమందలి రహస్య మెఱుగజాలనివారు అక్కమ్మ మూగయని భావింపజొచ్చిరి. వారట్లు తలచుటయు నామెకు మేలయి, తన శివపూజకే యడ్డంకియను లేక, మనసార సాగుచుండెను.

ఒకనాడు జంగమ డొక్కడు వారి గృహమునకు కరుదెంచి, అక్కమహాదేవి శ్రీపాదములకు భక్తితో మ్రొక్కెచనెను. అదిచూచి నిర్మలశెట్టి భయాశ్చర్య చకితుడయ్యెను.

చరాచర ప్రపంచమంతయు శివ స్వరూపమని యెంచు జంగములకు అక్కమహాదేవి యెవ్వరో - ఆమె మాహాత్మ్య మెట్టిదో తెలియుదా ;

౪

మొదటి ప్రకరణమున అల్లముని గూర్చి కొంత తెలిపియుంటిమి.

మైసూరు రాష్ట్రమున 'బళ్ళిగాది' యను గ్రామము గలదు. అందు నిరహంకారుడగు వీరనాయకుడు వసించుచుండెను. సుజ్ఞాని అతని ధర్మపత్ని. ఆ దంపతులు పరమ శివభక్తులు. వారికి పెద్దకాలమునకు శివానుగ్రహము వలన నొక పుత్రుడు కలిగెను. అతడే - అల్లమ ప్రభువు

అల్లముడు బాల్యముననే మృదంగాది విద్యలను నేర్చి చుట్టుబట్టుల పేరుమోసిన వాడయ్యెను. అవి యాతడు గుడు

ముఖమున నేర్చిన విద్యలు గావు; దైవదత్తములు. అతడు తన విద్యలకు దగిన రూపవంతుడు, వసంత కంతు జయంతులను మించిన సౌందర్యశాలి. రూపమునకు దగిన స్వభావము కల వాడుగాదు; విరాగి ఆశావర్జితుడు. సంసారము హేయమని నమ్మినవాడు.

అల్లము డిప్పుడు పదునాఱేండ్లవాడు. తల్లిదండ్రు లాతనికి వివాహము సేయఁదలచి, తనయునకు దగిన కన్యకై వెదక జొచ్చిరి. అది తెలిసి, అల్లముడు విచారమొంది, యింట నుండనొల్లక, చెన్న మల్లికార్జు నాలయమున కేగి, యా దేవు నెదుట తన విద్యను ప్రదర్శించుచు మనమున కించుక యూఱట కలిగించుకొను చుండెను.

వీరనాయకుడు తనయుని వైరాగ్యమును గుర్తించి వివాహ ప్రయత్నము మానుకొనెను. అంతట, నవమాసములు మోసి కన్న తల్లి తనయుండొక యింటివాడైన జూచి యానందింపదలచి, వివాహమూఁద నెన్నియో విధముల కొడుకునకు చెప్పిచూచెను గాని, యవి యెల్ల వ్యర్థమాయెను.

అల్లముని దైవ భక్తిని - వైరాగ్యమును గాంచి పెక్కురాతనికి శిష్యులైరి. క్రమ క్రమముగా నతనికి కీర్తిలత నల్దిక్కులకు బ్రాకి మొగ్గతొడిగి పుష్పింపసాగెను.

అల్లము డింటిపట్టున నుండనొల్లక తన విద్యాప్రదర్శనమునకై శిష్యబృందముతో దేశాటనమునకు బయలు

జేరెను. అట దూరారు తిరుగుచు 'ఇక్కేరి' యను గ్రామ మునకువచ్చి, యచ్చట తనవిద్యను ప్రదర్శించెను, అతని విద్యా పటిమను, భువనమోహన సౌందర్యమునుగాంచి, అందలి ప్రజ లబ్బురపడిరి.

అల్లముని ప్రతిభావిశేషములను గూర్చి యచటి రాజు తెలుపగా విని, తత్పాలకు డతని సాదరముగ నగరమునకు పిలిపించుకొని కొంతకాల మతనితో నుండగోరెను. కాని, అల్లము డాతని యింటనుండ నొల్లక యా గ్రామమందలి శివాలయమున నుండ నిశ్చయించెను. అందుల కా నాయకుడు సంతసించి, అల్లమునకు నివాసమునకు తగు వసతుల నేర్పఱచెను. అల్లము డందుజేరి, ప్రతిదిన మా స్వామియెదుట నృత్యము చేయుచు, మద్దెల వాయించుచుండెను.

అతని నాట్యమును చూడవచ్చిన నాయకుని తనయ లిద్దఱును అల్లముని మోహనాకారమును జూచి, మరులుకొని, వివాహమాడ మనమున నిశ్చయించిరి. అల్లము డది గ్రహించి, అటనుండిన కార్యము తప్పివచ్చునని నిశ్చయించి, ఎవరిని చెప్పకయె యచోటువదలి, వనవాసి కేగెను.

మమకారుడను రాజు వనవాసి పాలకుడు. మాయ యాతని పుత్రిక. ఆమె నృత్యమునందె వేసినచేయి. ప్రతిదిన మా యువతి యాపీట తడవులబట్టి వెంచేసియున్న మధు

కేశ్వరుని యాలయమునకేగి, యా దేవునెదుట నాట్యము చేయుచుండెడిది.

అదియొక పర్వదినము. ఆనాడు మాయ గజ్జగట్టి మధుకేశ్వరుని యెదుట నాట్యమాడుచుండెను. అప్పు డా ప్రాంతమున నున్న అల్లము డా శబ్దమును విని, సంతోషమున నచ్చటికివచ్చి, ఆమె నాట్యమునకు అనుగుణముగ మృదంగము వాయింపదొడగెను. సూర్యప్రభాభాసమానమైన అల్లముని ముఖకాంతిని గాంచి, మాయ మూర్ఛిల్లి, కొంతవడికి తెప్పరిల్లెను. ప్రభువాతని విద్యానైపుణ్యమున కానందమొంది, అతనిని తన తనయకు విద్యాగురువుగా నొనర్చెను.

దినములు గడచుకొలది మాయకు అల్లముని యెడ ప్రేమ యతిశయించెను. ఇక నచ్చటనుండుట పాడికాదని తలచి, అల్లముడు రహస్యముగ నటనుండి పోయి శూన్యసింహాసన మధిష్ఠించి, ప్రజలకు శివతత్త్వమును బోధింప మొదలు పెట్టెను.

అల్లముని గానక పరితపించుచు నడవుల వెదకబోయిన మాయ - మరలి యింటికి రాలేదు. ఎందేగెనో యా మల్లికార్జునున కే యెఱుక !

౫

అక్కమ్మ చిన్ననాటనే శ్రీ మల్లికార్జునుని కృపా విశేషమున సమస్త శాస్త్రములు పుక్కిలించివైచెను. ఎల్ల

వేళల ఆ పరమాత్ముని స్వరూపము నామె హృదయఫలకమున చిత్రింపబడియుండును. పార్వతీదేవి సాత్త్వికగుణమే యామె రూపుదాల్చినదనగ అక్కమ్మకు వైరాగ్యాది గుణములు బాల్యమునుండియే పట్టుబడెను. ఎనిమిదేడులు నిండకమున్నె యా బాల యిష్టలింగ పూజావిధానమును చక్కగా నలవఱచుకొనెను. శివపూజాసమయమున నాబిడ్డ భావావేశమున నుడివిన నుడులె గీతలై ప్రసిద్ధిగాంచినవి. అవియె వచనములు.

క్రమక్రమముగా అక్కమ్మ ప్రవృత్తి తియుదలి వర్తనా మును గాంచి సుమతి యానందించుటకు మారు దిగులొందుచుండెను. ఆమె నిర్మలభావమును - మనః ప్రవృత్తిని తార్కికులు తప్ప అన్యులెట్లు గ్రహింపగలరు? తమ తనయను స్వేచ్ఛగా విడిచిపెట్టిన విరాగియై చేతికందక పోవునని తలచి, ఆమెను సంసార బంధమున బంధింప సుమతి వివాహ ప్రయత్నము చేయజొచ్చెను. పెండ్లిమాట చెవిబడగనే అక్కమ్మ సహింపజాలక, "నేనెనాడో మల్లికార్జునుని మనసార వివాహమాడితిని. మరల నాకు వివాహమేల? అది ధర్మవిరుద్ధము" - అనుచు తల్లితో నిక్కచ్చిగ పలికెను.

నిర్మలశెట్టి కూతురి వైరాగ్యమును గాంచి మనమున సంకటపడుచు నామెకు సన్మార్గ ముండజేసి, తమ కోర్కె నెఱవేర్పుడని యా పూజాదేవతలను వేయి విధముల వేడుకొనుచుండెను. ఆమె విరాగినియయ్యు నొక్కకసారి పరి

యము నెడ సుముఖత్వము చూపుచుండెను. ఆమె మనోగత మును నిక్కముగ నెఱిగిన వారెవ్వరు? ఆ ముక్కంటికే యెఱుక.

ఆ వీట నెందు వినను అక్కమ్మ సుద్దియే! ఆమె వర్ణ నాగాలను వినినకొలది కౌశికుని దేహము మఱిమఱి పులకించు చుండెను. ఆమె దివ్యమంగళ రూపమే యాతని యెదుట సర్వదా తాండవించుచుండినటులు తోచుచుండెను. అద్దాల లోని బిడ్డనే ప్రేమించి ముద్దాడిన ప్రభువు - వయసు వచ్చు చున్న అక్కమ్మ నిప్పుడు విడిచిపెట్టునా?

౬

అక్కమహాదేవి సౌందర్యమునకు ఆరిగాపైన కౌశి కుడు ఒక్క నిముసమైనను ఆ సుందరాంగిని చూడక యుండ లేక పోయెను. ఆమె యందలి తన పెల్లిదమున సర్వము విస్మరించి, తుదకు తానెవ్వరో యెఱుగజాలని స్థితికి వచ్చెను. ఎటు మెదలినను - ఎటు చూచినను ఆ దివ్యమంగళ విగ్ర హము తప్ప ఆతనికి వేఱొండు కానరాకుండెను. ఆ కారణ మున నతడు చిత్తశాంతిలేక వెఱ్ఱివానివలె నింట మెలగ జొచ్చెను. ఆతడా మనోవ్యధను భరింపజాలక, వేట నెపమున కొంతకాల మూరువిడిచిపోవ నిశ్చయించి, తన మనోభీష్ట మును మహాప్రధాని కెఱిగించెను. ఆతడు రాజాజ్ఞ మేరకు, తత్కాలమున వేటకు సర్వము సిద్ధపఱచెను.

శుభముహూర్తమున ప్రస్థానభేరి మ్రోగెను. తోడనే కౌశికుడు మృగములను, జాగిలములను వెంటబెట్టుకొని వేటకు పయనమై పోయెను.

అదియొక దట్టంపుటడవి. గగనచుంబిత వృక్షజాలములతో - వన్యమృగ భీకరారావములతో - కోడెనాగుల ఫూత్కారములతో చూడ భయంకరముగా నుండెను. కౌశికుడు వానినెల్లను గోటమీటి, నిశితశరములు గుప్పించి, కరి శరభ సింహ శార్దూలాదులను కుప్పలుగ గూల్చెను.

ఇట్లా వేట పెద్దకాలము సాగెను.

అంతలో వసంతోత్సవ సమయ మాసన్నమయ్యెను. ఆ సమయమునన్నైన అక్కమహాదేవిని కనులార జూచి ఆనందింపవచ్చునని తలచి, కౌశికుడు వేటచాలించి, సిబ్బందితో పురమునకు పయనమాయెను.

ప్రభువు వేటనుండి మరలివచ్చుచున్నాడన్న వార్త తెలిసి, మహాప్రధాని పురము అమరావతిని పురుడించి తెలుగున అలంకరింపజేసి, తోడితేర మంగళవాద్యములతో నదురేగెను.

తమ రాజును జూచువేడ్కతో పౌరులెల్లరు రాజ వీధిని నిరువైపులను బారులుతీరి నిలిచియుండిరి. గజారూఢుడై చనుచున్న రాజదృష్టి కా గుంపునం దెచ్చటను అక్కమ

కనిపింపలేదు. అంతలో నిర్మల శెట్టి గుంపునుండి ముందునకువచ్చి ప్రభువు కంఠమున పుష్పహారమువైచెను. సుమతి హైమవది చేసెను. వారి వెంటనున్న అక్కమ్మ తెప్పవాల్పక తనవైపు చూచుచున్న భూపతిని జూచి మొగము చిట్లించుకొనెను. అప్పుడును ఆ బాల మొగము పూర్ణిమా చంద్రబింబము వలె కానగబడెను.

కౌశికు డట్టులో యిల్లుచేరెను గాని. యతని మనసు మనసులో లేదు. తోడనే, యతడాలోచనా మందిరముకేగి, మహాప్రధానిని రావించి, యతనికి దన మనోరథము దెలుప, నాతడు వేగులోపల సర్వము సిద్ధపఱతునని ప్రభునకు విన్నవించెను. ఆ పలుకులకు రాజు సంతసించి, యా రాత్రి సుఖముగా నిద్రించెను.

కౌశికమహారా జరుణోదయముననే మేల్కాంచి, కాలకృత్యములు దీర్చికొని, జినదేవునకు భక్తితో మ్రొక్కి, తా దలపెట్టిన కార్యమునుగూర్చి తన చెంత చనవుతో మెలగెడి దాదికి దెలిపి అందులకు సాయపడ నామెను కట్టడిచేసెను. అప్పుడామె 'చిత్త' మని నుడివి 'ఇదియేమి ఆగడము? వృద్ధుడగు తానేడ? బాలయగు అక్కమ్మయేడ? వయసున నిద్దఱకు నెంత యంతరము! ధర్మరక్షకుడగు రాజున కిట్టి దుర్బుద్ధి పుట్టదగునా? కంచెయే చేనుమేసిన దిక్కుగలదా?' యని మనమున తలపోసి, రాజాజ్ఞ గొని యచ్చోటువీడి చనెను.

అంతలో నటకు మహామంత్రి వచ్చి, రాజ మర్యాదలతో నిర్మలశెట్టి యింటికేగ పరిచారకులు తమ యాజ్ఞకై వేచియున్నారని మనవిచేసి, మొదలగాని, పురోహితులను వెంటబెట్టుకొనిపోయి, యేలిక మనోభీష్టమును నిర్మలశెట్టికి విశదపరచెను.

ఆ వృత్తాంతము విన్న నిర్మలశెట్టి దంపతులు కొంత వడి నిశ్చేష్టులై తెప్పరిల్లుకొని. 'అయ్యో! ప్రభుకీర్తి దుర్బుద్ధి పుట్టెను? అతని కయాసేడ ? మా ముద్దుబిడ్డ కయసేడ ? హా స్త్రీ మశకాంతరము, చూచిచూచి. మా ముద్దుతల్లిని - శ్రీమైళ రాశిని వృద్ధ జంబుకము చేతిలో పెట్టుటెట్లు? ధర్మపరుడని పేరొందిన ప్రభునకిట్టి దుర్బుద్ధి పుట్టనగునా? అది మా దురదృష్టము ఇప్పుడు చింతించి ఫలమేమి! రాజాజ్ఞ మీఱరాని'దని పరివరి విధముల యోజింపదొడంగిరి.

ప్రేలుచూపిన ప్రమింగు శక్తిగల అక్కమాంబ క్షణమాత్రమున తల్లిదండ్రుల పరితాపము గ్రహించి, తానే ముందునకు వచ్చి, పురోహితులను గాంచి, "పూజ్యులారా! రాజు వాంఛను - రాజాజ్ఞను నా తల్లిదండ్రులకు దెలిపి, మీ కర్తవ్యము నెఱవేర్చుకొంటిరి. అట్లే కానిండు. రాజు దైవసముడని పెద్దలందురు. అతని ఆజ్ఞ మీఱరానిది. కాని, నాకొండు కోర్కె గలదు. అది తీరిన పిమ్మట ప్రభువునకు వివాహమాడుట కే యడ్డంకియును లేదు. రాజుతో రహస్యముగ

మాట్లాడ దలచితిని. అందులకు తగు నేర్పాటు చేయు" మని నుడివి, వారు ప్రీతితో దెచ్చిన కానుకలు గొనెను.

అంత వారు "అట్లె కావింతుము" మని చెప్పి, ఆమె బుద్ధి వైశద్యమునకు మెచ్చుకొనుచు మరలిపోయిరి.

అక్కమ్మ ధైర్య సాహసములకు - వాక్య చతురతకు తల్లి దండ్రులు సంతసించిరి కాని, వయసు చెల్లిన ప్రభువునకు లోకైక సుందరియగు తమ కూతురియు మనసావ్వక పరితపించిరి. మీదు మిక్కిలి తమకూతు రా ముసలితోక్కుచు పరిణయమాడ సమ్మతించుటకు ఆశ్చర్యపడిరి.

౭

పురోహితులు అక్కమహాదేవి కోరికను దెలుప ప్రభువు సంతసించి, యామెను రహస్యముగ దోడితేర దాదిని నియమించెను. ఆ దాది రాజు నాజ్ఞను శిరసావహించి, అక్కమహాదేవిని సంకేతస్థలమునకు రహస్యముగ దోడ్కొని పోయెను. రా జచ్చోట నామెకొఱకు వేచియుండెను.

అందామెకు సంతోషముగూర్ప సమర్పించిన వివిధ పదార్థములను గాంచి యామె యేవగించుకొనెను.

అక్కమహాదేవి లోపల ప్రవేశింపగనే దాదులెల్లరు వెలుపలికి వచ్చిరి. అక్కమ్మయు కౌశికుడును కొన్ని క్షణము లేమియు మాటాడక మిన్నకుండిరి

అంతట, అక్కమహాదేవి ప్రభువు అంతరంగమును గ్రహించి "మహారాజా! మీ కోర్కెను దీర్ప నే నెల్లవేళల సంసిద్ధనే. అట్టులే మీరును అరమరలేక నా కోర్కెను దీర్ప సంసిద్ధులు కావలయు" ననెను.

ఆ మాటకు రాజు "అందుకు సంశయమేల? అది యెట్టి దైనను తీర్ప సంసిద్ధు"నని బదులుచెప్పెను.

"ఇట్టియైన పరిణయమునకు తొందరయేల? పెద్దల యెదుట సమ్మతించిన నేను మాట తప్పుదునా? అది సజ్జన మార్గమా?" అని అక్కమ్మ అనెను.

ఆ మాటకు కౌశికుడు హర్షించి, పారవశ్యము లేక, మనసు విప్పి చూపుచున్న యీ సుందరాంగి మాట నమ్మకుండ పెట్టి మనమున నిశ్చయించి, "నీ మనోభీష్టమును దాపక తెలుపుము. తప్పక తీర్చెద" నని నమ్మబలికెను.

అంతట, అక్కమహాదేవి రాజును క్రేగంట జూచుచు నిట్లు చెప్పదొడగెను.

"మహారాజా! నేను వీరశైవ ధర్మానువర్తిని; మీరు జైనధర్మావలంబికులు. ఇరువురకును ధర్మము లొక్కటైనను ఆచారవ్యవహారములందు వ్యత్యాసములు కలవు. ఎవరి ఆచారములు వారివి. శివను విషయము నొకవేళ మీరు అధికారబలమున మఱచిపోవచ్చును. కావున, ఆచార నిర్వహణమున నెవరికిని

ఎట్టి యభ్యంతరములును లేదను విషయము వివాహమునకు ముందే తెల్పుకొనుట తెన్ను. వివాహము స్త్రీపురుష సమ్మేళనమునకు వ్యావహారిక సంస్కారము కాని, నైతిక దిగ్బంధనము కాదను విషయము విస్మరింపరానిది. సతీపతు లొండరులు తమతమ మనోభావములకు విరుద్ధముగ వర్తించుటయే మానవ ధర్మము.

అక్కమహాదేవి పలికిన పలుకులకు కౌశికుడు మూగుడై, 'ఆహా! ఏమి యీ బాల జాణతనము! ఇంత లేబ్రాయముననే యిట్టి ధర్మ వచనములా? ఇది యంతయు నీమె పూర్వజన్మ సుకృత విశేష'మని మనమున దలపోసి, 'ఇంతటి చిఱుప్రాయముననే యిట్టి ధర్మబుద్ధి నీకేర్పడుట నీ పురాకృత సుకృతమనవలెను. నయము చెల్లిన నాబోటి వానికి సహితము నిట్టి యున్నత బుద్ధి యలవడదు. నీవు నన్ను దూగదించి. దేవిరో! నిర్భయముగ సంకోచపడక యెడుగుము ధర్మ పథమున వర్తించుటకే లోటును కలుగ''దని వినమ్రగ తెలిపెను.

ఆ మాటలు విని, అక్కమహాదేవి కౌశికుని హృదయ పరివర్తనమున కించుక సంతసించి, ఆ నాటికి సంభాషణము చాలించి, మరునాడు వత్తునని చెప్పి, ప్రభువుకడ సెలవుగైకొని గుప్తమార్గమున నింటికేగి, విచారగ్రస్తులై యున్న తల్లిదండ్రుల కెల్ల వృత్తాంతమును తెలుప వారు సంతసించిరి.

మఱునాడు అక్కమహాదేవి నిర్ణీత సమయమునకు కౌశికుని కడకేగెను. ఆమె మనోహరాకారమును జూచి యతడు మైమఱచి, ఆమెను తన బాహు వల్లికలలో బంధింప నుద్యమించెను. అప్పుడామె పొంతనున్న దాసి యడ్డు వచ్చి, "మహారాజా! తొందర పడకుడు మీ వాంఛ దీర్చుకొను సమయ మింకను రాలేదు. రాజ నీతికి బాహిరముగ వర్తించుట తగదని మనవి చేసెను

కౌశికుడప్పు డించుక కన్నులు తెఱచి, తానొడిగట్టిన యకార్యమునకు సిగ్గిలి అక్కమ్మను ఆ నాటికి ఇంటికి బంపివైచెను.

అంత కౌశికుడు నిర్మలశెట్టిని పిలువనంపి, అతనిని పురోహితులతో ముచ్చటించి శీఘ్రమే వివాహ ముహూర్తమును పెట్టింపుమని నుడివి పంపెను. శెట్టి మార్గ మధ్యమున పురోహితుల గృహములకేగి, వారికి రాజాజ్ఞను తెలిపి, చనెను.

౮

ముహూర్తము నిర్ణయింపబడి, పెండ్లి పనులు చురుకుగా సాగుచుండెను. పెండ్లికూతును జూచి వేడ్కతో పురజనులు నిర్మలశెట్టి యింటికి విరామములేక వచ్చుచు పోవుచుండిరి.

అక్కమహాదేవి వివాహమునకు పూర్వమే కౌశికునితో కొన్ని విషయములను గూర్చి మాట్లాడవలెనని అందులకు దగు దినమును నిర్ణయించుకొని దాదిని వెంటబెట్టుకొని వచ్చుచున్న వేషమున కౌశికుని యింటికి పోయెను.

తోడనే యామె రాజునకు తన రాకను తెలిపి, అది, తానడుగు ప్రశ్నలకు తగు సమాధానము వచ్చినచో తాని, వివాహమునకు నొడబడునని నిక్కముగా రాజుగారికి దాదితో చెప్పిపంపెను. ఆ వార్తవిని, రాజు సంతసించి, వానిలకు సమ్మతించెను.

అంత, అక్కమహాదేవి రాజును గాంచి "ప్రభూ! నేను వీరశైవధర్మానువర్తినియని మున్నె మీకు తెలిపియుంటిని, నా మతధర్మము ననుసరించి నేననుదినము గురులింగ జంగమపూజ - ఇష్టలింగార్చన - లింగధ్యాన యోగమును గావించుచు నింట పురాణప్రవచనము సాగించవలసియుండును, ఇవి నా మతధర్మములు. వీని నెప్పట్టునను విడువరాదు. మీరు వీనికెట్టి విఘ్నమును గలిగింపరాదు. ఇంకొక్కమాట వినుడు, శివశరణులను, జంగములను మీరెట్టి విషయమునను నిందింపరాదు నా సమ్మతిలేనిది నన్ను మీరు ముట్టరాదు. ఈనియమములను తప్పి వర్తింతురేని, నేను మీతోడి సంబంధమును తెగగోసికొని, శ్రీశైల మల్లికార్జునుని చేరబోయెద" నని ఖండితముగ జెప్పెను.

ఆ మాటవిని రాజు అవనతవదనుడై కొంతసడి రోషించి అక్కమహాదేవిని గాంచి "ఇంతీ! నీ నేమములను వింటిని. మని కెట్టి యడ్డ కులును కలుగనట్లు వర్తింపజాలుదు. ఒక వేళ పొరపాటున నే దేని పొసగిన నన్ను విడిచిపోజనదని వేడుకున్నాను. నీ సౌందర్యమును గాంచి విడువజాలక యీ మాప్వాస నిన్ను చేపట్టవలచితి" నని నుడివి యటనుండి లేచి యంతఃపురమున కేగెను.

వచ్చినపని నెఱవేఱెనని సంతసించి, అక్కమహాదేవి గృహమునకేగి శ్రీశైల చెన్నమల్లికార్జునుని పెక్కువిధముల కీర్తించెను.

పరిణయమునకు వచ్చిన బంధుమిత్రులలో కొందఱు భిన్నమతముల కలయికకు మనసార పాటుపడుచు వధూవరులు కాబోవు అక్కమాంబా కౌశికులను వేవిధముల కొనియాడిరి.

ఏ దేమి చిత్రమో! వివాహ ముహూర్తము సమీపించుకొలది అక్కమ్మలో మార్పు పొడగట్టసాగి, వైరాగ్య సూచనలు చూపట్టెను. ఆమె బాల్యముననే తనపవిత్ర దేహమును ఆందుమానసమున శ్రీశైల మల్లికార్జున కర్పించెనను విషయ మితరు లెఱుగరు. తుమ్మెద పూవుపై వ్రాలి దాని మకరందమును గ్రోలినసిమ్మట నా పువ్వు మెట్లగపడునో - అట్లే శివార్పిత హృదయయగు అక్కమ్మయు జ్ఞానదక్షులకు

గనుపట్ట సాగెను. కామాతురుడగు కౌశికునకు మాత్ర మట్లు గాక, ఆమె రూపుదాల్చిన సౌందర్యరాశియో యనఁ దోఁచెను.

వివాహమునకు సర్వము సిద్ధమాయెను సుముహూర్తము సమీపించెను.

చుట్టుపట్టున గల రాజు లెల్లరు కౌశికుని వివాహము నకు తమ ప్రతినిధులతో ఘనముగా కానుక లంపిరి. వివాహ మతి వైభవముగా జరిగెను. కాని కౌశికుని హృదయ మిప్పుడు సంతోషవార్ధి నోలలాడక చింతా సముద్రమున మునిగియుండెను. ఇప్పుడాతనికి అక్కమహాదేవి వివాహ మాడుట చిచ్చును వడిగట్టుకొన్నట్టున్నది. అన్ని నిర్బంధము లతో గూడిన పెండ్లి మఱి యెట్లగును?

సదస్యులు వధూవరుల నాశీర్వదించిరి. ఉడుగరులు చదివించిరి. అంత లోకాచారము ననుసరించి సుమతి తన కూతునకు జరుపవలసిన మర్యాదలు జరిపి ఆమెను అత్త వారింటికి బంపెను.

అంతట ప్రసన్నచందన తాంబూలాదులు స్వీకరించి యెల్లరు తమతమ గృహముల కేగిరి.

౯

కౌశికుని కోరిక నెఱవేరెను అక్కమహాదేవి గృహిణి యయ్యెను. ఆమె లోకమునకు కౌశికుని దేవేరియే కాని

నిజమునకు చెన్నమల్లికార్జునుని హృదయేశ్వరి, పరమ విరాగిని. అట్టి విరాగినిని వివాహమాడి యాతడనుభవించు సుఖమేమి ? ఆమె కోరిన కోర్కెలు నెఱవేఱిననాడు కదా ఆమె తన భార్యయని యతడు సంతోషపడుట !

శోకాగ్నితప్తుడగు కౌశికుడు ప్రధానమంత్రిని పిలువనంపి "మంత్రివర్యా ! ఏఱికోరి చేసికొనిన యీ భార్య వలన నా సంసారము ఊచముట్టుగ పాడైనది. నేను పెండ్లియైతినే కాని భార్యయని తాకుటకు సహితము నాకర్హత లేదు. ఇక సుఖమెటనుండి వచ్చును? పెద్దఱికములకు పోయి బొక్కసములను వట్టివి చేసికొంటిని. చూఱగొన్న ప్రజల ప్రేమను పోఁగార్చుకొంటిని. నాకు మిగిలినది దుఃఖ మొక్కటియె, వికల మనస్కుడెట్లు రాజ్యమును పాలింపగలడు ? నాకు కొంత కాలము విశ్రాంతి కావలయును. నీవె రాజ్యభారము వహించి ప్రజలకు సుఖము కలుగజేయుము" మని నిర్దేశించెను.

ప్రధాని యేలిక మనోదుఃఖమును గ్రహించియు దానిని పోఁగార్చుకొన నుపాయము తోపక కొట్టుమిట్టాడు చుండెను.

అక్కమహాదేవి మూడు ముళ్ళుపడి రాణియై రాజ భోగము లనుభవించు చున్నను అంతరంగమునం దెట్టి మార్పును గలుగలేదు, యథావిధిని చెన్నమల్లికార్జునుని పూజాదులు జరుగుచుండెను.

అది రాజ గృహ మగుటచే జంగములు ఆప్తులు మున్నగు వారచ్చటికి వచ్చుటకు మొదట జంకుచుండిరి. పిమ్మట అక్కమ్మ చూపు నాదరము పురస్కరించుకొని వారెల్లరు వీత భీతులై రాజనగరికి రాదొడగిరి !

అక్కమహాదేవి కౌశికునకు ముద్దుల భార్య యగుటచే నామె చేయు కార్యముల కెవరును అడ్డు చెప్పువారు లేరు జైనాచార పరులగు రాజు పరిచారకులకు ఆమె చేయు శివ పూజలు చెప్పు శివ గాథలు కొలది కాలముననే విసుగు వేసటలు కలిగించినవి. కాని ఏమి చేయగలరు? అది రాజాజ్ఞ, ఆమె మీరంగరాని కడి.

ధర్మ కార్యముల కామె విరివిగా ధనము వెచ్చించుచుండెను. రాజ ప్రాసాదమునకు దాపున చెన్న మల్లికార్జునుని యాలయ మొండు కట్టింప తలపెట్టి; అక్కమ్మ తన మనోరథమును రాజునకు కెఱుకపరిచెను అందులకు కౌశికుడు సమ్మతించి ఆమె కోరిక మేరకు దేవాలయము కట్టింప మంత్రిని నియమించెను ఎవ్విధముననైనను ఆమెను తృప్తిపరచి తానించుక సుఖింపదలచి యామె యిష్టానుసారము ప్రభువు నడచుకొనుచుండెను

కౌశికు డివ్వ దురియాడు మనసుతో నెల్ల వేళల ఆలోచనా మందిరమున కూలబడి శుష్కీభూతుడగు చుండెను;

మంత్రి ప్రభుని స్థితినిగాంచి తల్లడపడు మనముతో నతనికడ కేగి, నమస్కరించెను.

రా జటకు వచ్చిన మంత్రిగాంచి చింతతో "మంత్రి పుంగవా! యిటకేల వచ్చితివి? స్వయంకృతాపరాధమునకు దగిన శిక్ష ననుభవించుచు విరహాగ్నికి ఇంధనమునై తపించుచున్నా"నని తలవాల్చి పలికెను.

అందుకు మంత్రి "ప్రభూ! దుఃఖింపవలదు. నేనొక్క మాట మీకు చనువు బలిమిని చెప్పవచ్చితిని. క్షమియింపుడు కొంతకాలము మీరు ప్రచ్ఛన్నముగ శాంతినాథాశ్రమమున నుండిన సర్వము చక్కబడు"నని నుడువ, కౌశికు డందులకు సంతసించి, మఱునాడె యచ్చటికి పయనమై పోయెను.

౧౦

అక్కమహాదేవి తన నియమప్రకార మనుదినము జంగమార్చనాది కార్యములు చేయుచుండెను.

చూడోపని కొందఱు ఆమె చేయు సత్కార్యములను దుష్కార్యములుగ చిత్రించు నుద్దేశముతో శాంతినాథాశ్రమమున నున్న కౌశికుని కడకేగి, యామెపై లేనిపోని కొన్ని నూరిపోసి, రాజు మనసు విఱిచివైచిరి.

కౌశికుఁడామె పవిత్ర జీవితములు తెలిసికొనజాలక, సూచకజనుల మాటలు నమ్మి, ఆమె శీలమును పరీక్షించు కొఱకు ఆశ్రమము వీడి, హుటాహుటి నడల నగరు కరుదెంచెను.

అప్పటికి అక్కమహాదేవి గృహమందు జంమార్చన శివపూజాదులు ముగియుటచే జంగములు, శివశరణులు కడు పారభుజించి, పొట్టలు నిమురుకొనుచు వెలుపలికి వచ్చుచుండిరి. అదిచూచి, కౌశికునకు మరిసినపుండుపై సువ్వుచెల్లినట్లయ్యెను. కాని ఏమిచేయఁగలడు? ఇచ్చినమాట తప్పుటెట్లు తప్పిన, చేజిక్కిన పదార్థము జాఱిపోవునను భీతి యొకవైపున హృదయకుహరమును గాయపరచుచుండెను. అటు - ఆశ్రమము నందును, ఇటు - ఇంటియందును మనసునకు శాంతి లేక, కౌశికుడప్పుడు రెంటికిం జెడ్డ రేవడయ్యెను. ఈ మనోవైకల్యము నించుకమఱచి, కొంతసేపైన శాంత చిత్తముతో నుండవలెనన్న అతనికి తగిన యౌషధము మద్యమె. దానిని సేవించిన ఆ విషయము పట్టపుదేవియు, పరిచారకులును గుర్తించి, రాజునకు వెలలు కట్టుదురు. ఏమిచేయుటకును - ఎట్లు గుర్తించుటకును తోపక కౌశికు డురియాడుమనముతో నుండెను.

అంతలో నచ్చటికి వచ్చిన వాది కౌశికుని స్థితినిగాంచి చింతిల్లి, రాజును చెంగటనున్న తన యింటికి దోడ్కొని

పోయి కూర్చుండజేసి యతని దురాగ్రహమును కామోద్రేకమును ఇంచుక శాంతింపజేయ తలపెట్టి తాను అక్కమహాదేవి గృహమునకేగి ఆమెకు ప్రభువుదుస్థితిని దెలిపి ఆమెను రాజుకడకు పిలిచికొనిపోయెను.

లోకవ్యవహారము ననుసరించి తనకు పతియైన కౌశికుని గాంచి యామెయు మనమున విచారపడి, యిట్టి తుచ్ఛ విషయములపై మనసుంచి కృశించుటకంటె ఆ జనస్వామి పద కమలములను సేవించి ఇహలోక సుఖ మబ్బుటయేగాక, అంతమున పరమపదము ప్రాప్తిగదా యని తలపోసి ఆ భావము సూచించు గీతమును కర్ణరసాయనముగ గానము చేసెను. ఆమె గానమాధురి కౌశికుడు చొక్కి చెంతనున్న మధుపాత్ర నందుకొని గుటగుట త్రాగివైచి స్పృహతప్పి పడెను.

అంత దాది వలన సర్వమెఱిగిన మంత్రి అక్కమహాదేవితో మాట్లాడదలచి ఆమె గృహమునకేగి అతిథిపూజలో మగ్నయైయున్న యామెను వెలుపలికి బిలిచి అవటి రాజు స్థితినిగూర్చి యామెను చెవిలో రహస్యముగ జెప్పెను.

అప్పుడామె సచివునిగాంచి "మంత్రివర్యా! నే నిప్పుడే యిటనుండివచ్చి జంగమార్చనలో నిమగ్ననైతిని. నే నెట్లు రాగలను? అది ముగిసినతోడనే రాజును చూడ మరల

వత్తును. అంతదనుక వారి క్షేమసమాచారము దాది కలదుకదా?" అని పలికెను.

ఆ పలుకులు విన్న మంత్రి సహింపజాలక "మహాదేవి ! నీ మాటలు చోద్యముగ నున్నవి, పతియె సతికి దైవమని శాస్త్రములు ఘోషించుచుండ నీ విట్లాడదగునా ? వీరందఱు పతి తరువాతివారే కదా ? కుతుకబంటిగ భుజించిపోవుటకు నిన్నాశ్రయించినవారు. ఇప్పటికే నీకు చెడ్డపేరు వచ్చినది. ఇంకను లోకమునకేల చెడ్డదానవయ్యెదవు ? నీ వీ యర్చనాదులు విడిచి వెంటనే రాజు సన్నిధికి రావలయు" నని నిక్కచ్చిగ బలికెను.

ఆ మాటలకు అక్కమహాదేవి "మంత్రివర్యా ! మహారాజు నెడ నే నెన్నడును ఉదాసీనత చూపలేదు. శైవయువ వటుడని మాత్రము విచారపడిని మద మాత్సర్యయుక్తుడగు నతడు లింగధారియైనను నాకు పూజనీయుడు కాడు. అట్టివాని యెడ నే నెన్నడును గౌరవము చూపలే"ననెను.

ఆమె పలుకులకు ముదమొందిన మంత్రి 'ఆహా! ఈమె పలుకు లెంత ధర్మయుక్తములు! ఎట్టి శీలవతి! నిజముగా నీమె సద్గృహిణి ఈమె మనసెఱిగి వర్తించు బుద్ధి మహారాజునకు లేకపోయె'నని మనమున చింతించుచు నతడు మెల్లగా జారుకొనెను.

అది మహారాజు చెవి నిల్లుకట్టుకొని బోధించిన బోధ లకు ఫలముగా - ఏ జంగముడును, ఏ శివశరణుడును అక్క మహాదేవి యింటిగడప త్రొక్కరాదని ప్రభువు కఠినముగ శాసించెను,

అది తెలిసి, మహాదేవి ప్రభువునకడకేగి, తాను పొందిన వాగ్దానములలో రెండవది భగ్నమాయెనని రాజునకు దెలిపి తానేగెను.

హితవచనములు చెప్పుకొలదిని రాజునకు అక్కమ్మయెడ క్రౌర్యము హెచ్చుజొచ్చెను. అతని క్రూరత్వమును సహింప జాలక-కట్టుబాట్లకు లోబడి యుండలేక, ఆమెకు సంసారముపై రోతపుట్టెను. ప్రభునకు ఇష్టదైవమగు జినస్వామి యెంతటి త్యాగమూర్తి-ఎంతటివిరాగి! అట్టి మహనీయు నాశ్రయించిన ప్రభువు కిట్టి దుర్వర్తన మలవడుట వింతయని యామె మన మున చింతించి, అతనిని సన్మార్గమునకు ద్రిప్ప యత్నించి యత్నించి విఫలయయ్యెను

ఆమె యెడ కౌశికుని కెంత క్రౌర్యమో - ప్రజలకంత గౌరవము. ఎన్ని కష్టములు వచ్చినను ఆమె జనక పెద్దల యాశీస్సుల వలనను, మల్లికార్జునుని కృపాతిరేకమునను తన మతధర్మములను - ఆచారములను విడువక యాచరించు చుండెను.

తన్ను వివాహమాడిన పడతి తనచేజిక్కక సర్వదా జంగమ పూజాతత్పరురాలై యుండుటను జూచి సహింపనోపక కౌశికుడామె నెట్టులేని మానభంగ మొనర్చి కసి తీర్చ నుద్యుక్తుడయ్యెను.

ఒకనాడు అక్కమహాదేవి పూజాగృహమున యోగ ముద్రావస్థ నుండెను. ఆ సమయమున కౌశికుడందుజొచ్చి, ఆమె యపూర్వసౌందర్యమునకు ముగ్ధుడై 'మహాదేవి' యని సంబోధించెను.

అందులకు ధ్యానమగ్నురాలై మైమరచియున్న అక్కమ్మ బదులాడలేదు. అంతరాజు కోపించి, యామెను పలుతెఱగుల బెదరించెను. శివధ్యానైక చిత్తురాలగు అక్కమ్మ నా బెదరింపు లేమి చేయుగలవు?

అతడంత మితిమీఱిన కోపముతో మానభంగ మొనర్ప నిశ్చయించి మెల్లమెల్లగా ఆమెను డాయబోయెను. అప్పుడామె యించుకయు భీతిల్లక ప్రశాంత చిత్తముతో నట్టులే కూర్చుండి యుండుటయు గాంచి కౌశికుడేమియో పరిహాసము లాడెను.

ఆ వగపోకల కామె యోర్వజాలక "మహారాజా! పలుమాటలు పలుకనేల? అలంకృతనైన నన్ను జూచి యేల మోహపడెదవు? ఇది యశాశ్వతపు సొబగు ఝరీతరంగతుల్యము-

శాశ్వతము కాదు. అదియునుగాక నిహోచ్ఛిష్టము ఉచ్ఛిష్టము నాశించువారు కలరే"? అని హెచ్చరించెను.

కామోద్రిక్తుడై కన్నుగానక యున్న కౌశికుని కా మాటలు రుచింపక చెంగున నెగిరి యామెను తన బాహు వల్లికలతో బంధించెను. అప్పుడామె మెలకువతో పట్టు తప్పించుకొని దిగంబరయై నిలువబడెను. మహారాజామె నగ్న దేహమును గాంచి సిగ్గిలి కన్నులు మూసికొనెను.

తోడనే అక్కమహాదేవి ఆ దిగంబర దేహముతో "నీవొసగిన మూడు వరములు తప్పిన కారణమున నేనిట నిలువనోల్లక చెన్నమల్లికార్జునుని జేరబోవుచున్నా" నని మహారాజునకు దెలిపి రాజవీధిని బడెను, ఆశ్చర్య మగ్నులై యెల్ల రామెను కనులప్పగించి చూడదొడగెను,

౧౧

అట్లు దిగంబరయై బయలుదేరిన అక్కమహాదేవి కల్యాణ పట్టణమునకేగి బసవేశ్వరుని దర్శించు తలంపుతో శివుని ధ్యానించుచు నడవులబడి పోవుచుండెను.

మార్గమధ్యమున నగ్నావస్థనున్న యా మహాదేవని గాంచినవా రామెనుగూర్చి పెక్కు తెఱగుల మాటాడుకొన చ్చిరి. సామాన్యులామెను హీనముగ దలచిరి. పరబ్రహ్మ

వారు లామెను శుద్ధ విరాగిని యని పొగడిరి. పలుగాకులగు లోకుల మాటల నామె లెక్కగొనక దూషణ భూషణముల నామె సమముగా భావించుచు పయనము సాగించి ఊరు పల్లెలు కడచి కడచి బసవతీర్థము చేరి యందు స్నానాదులు తీర్చుకొని కల్యాణ పట్టణమునకు బోవ సంసిద్ధ యగు నంతలో నచ్చటి పెక్కండ్రు శివ శరణులు వచ్చి యా మహాదేవిని పరీక్షింప దలపెట్టిరి. కాని యామె వారి పరీక్షల కెంతమాత్రము బెదరలేదు.

అంతలో నచ్చట - కల్యాణ పురమున - అనుభవ మంటపమున జేయుండి శివశరణులు అక్క మహాదేవి వచ్చుచున్న వార్త తెలిసి చక్కగా పరీక్షించి గాని యామెకిందు ప్రవేశ మీయరాదని నిశ్చయించి యందులకు దగిన వారల నియమించిరి,

నిర్ణీతులంత ఆ మహాదేవి వచ్చు మార్గమున జేరి ఆమెను పెక్కువిధముల పరీక్షించి విఫలులై క్షమింప వేడుకొనిరి, ఆమె యందుల కించుకయు కోపపడక వారి యవివేకమునకు చింతించి జ్ఞానోపదేశము చేసి కల్యాణపురమున కేగెను, ఆమె గుణవిశేష మెఱిగిన పెద్దలచ్చట నామెకు బ్రహ్మరథము పట్టిరి ఆమె యందుల కించుకయు నుబ్బక 'అంతయు నీశ్వరేచ్ఛ' యనుకొనెను.

అంతకుమున్నె వారెల్లరు అనుభవ మంటపమున, శూన్య సింహాసనాధీశ్వరుడగు అల్లమ ప్రభువు సమక్షమున నామె శీలమును గూర్చి కూలంకషముగ చర్చింప నిర్ణయించు కొని యామె నామంటపమునకు దోడ్కొని పోయిరి.

ఆ మహాదేవి మంటపము ప్రవేశించిన తోడనే శైవ శాస్త్రానుసారము విధుల నాచరించి, యెల్లర ప్రీతికి పాత్రురా లయ్యెను.

ఆ సాయంకాలమె భక్తులామెను అమృత కుండము నకు బిలిచికొని పోయిరి. అది నిజముగా అమృత కుండమే! ఆ సరోవరమున కెదురుగా నీశ్వరాలయము కలదు. ఆమె యాకుండమున స్నానమాడి, ఆ పరమేశ్వరుని మనసార ధ్యానింప ననువగు ననువు గావించిన యతడు బసవన్నయే! అట్టి పవిత్రస్థలమున శివపూజ కనుకూల్యము కలిగించుటయె కాక, శివశరణుల దర్శన భాగ్యము లభింప జేసినందుల కామె యెంతయు సంతసించెను. ఆమె యచ్చట సర్వేశ్వరుని పూజిం చుచు కొంత కాలము గడపెను.

౧౨

అక్కమహాదేవి యే యుద్దేశముతో భువి నవత రించెనో – అది నెఱవేఱు సమయ మాసన్నమైనది.

ప్రభువు నాజ్ఞానుసారము శివశరణులు కొందఱు అక్కమహాదేవిని అనుభవ మంటపమునకు దోడ్కొనిపోయిరి. అందలి శూన్యసింహాసనము నల్లమప్రభువు దేదీప్యమానముగ వెలుగొందుచుండెను. శివశరణులు వారి వారి స్థానములందు గూర్చుండి యుండిరి. అక్కమహాదేవి చేతులు మోడ్చి, ప్రభువున కెదురుగా నిలువబడెను. అంతట నామెకును ప్రభువునకును ప్రశ్నోత్తరము లారంభమయ్యెను. మహాదేవి యొసగిన యుత్తరములకు ప్రభు వాశ్చర్యచకితుడై యందహాస మొనర్చెను. అందలి భావమెఱిగినవాడా సభయందలి బసవేశ్వరు డొక్కరుడే! ప్రభువు సంతృప్తుడై యానాటికి సభను చాలించి గృహమున కేగెను

అంతట భక్తులు అక్కమహాదేవిని బసవేశ్వరుని ప్రసాదనిలయమునకు దోడ్కొనిపోయిరి. అందు ఎప్పటివలె జంగమ దాసోహము జరిగెను. అది ముగియగనే అక్కమహాదేవిని ప్రసాదమునకు పిలిచిరి. అందులకామె తానింకను మూడు దినములు నిరాహారముగా నుండవలెనని చెప్పెను. ఆ మాటకు బసవేశ్వరుడు 'సరె' యని, యామెను అమృతకుండమునకు దోడ్కొనిపోవ నాజ్ఞ యొసంగెను. తోడనే, శరణులామెను అచ్చటికి దోడ్కొని పోయిరి.

అచ్చట, అక్కమహాదేవి శివశరణులను భక్తితో బూజించి. ప్రసాదమిడి, తాను ధ్యానమగ్న యయ్యెను.

మఱునాడును స్ఫటికవలె మరల అనుభవ మంటపమున చర్చ ప్రారంభమయ్యెను. నాడు సదస్యుల సంఖ్య యినుమడించెను. ప్రభువు ప్రశ్నలకు తగు నుత్తరములిచ్చి. ఆ దినమును అక్కమహాదేవి యతని మన్ననకు పాత్రురాలయ్యెను. అట్లు మూడవదినమును చర్చసాగి, ఆమె పుటము పెట్టిన బంగారమువలె నిగ్గుదేలెను. అల్లమప్రభు వామె నిష్కల్మష శీలమునకును - నిరాడంబర జీవితమునకును మెచ్చి, యాశీర్వదించెను. ఆ క్షణమునుండియు కల్యాణపట్టణాసు లామెమాటను వేదవాక్యముగ భావించి, అడుగులకు మడుగులొత్త దొడగిరి.

అట్లు పరీక్షలన్నియును ముగిసినపిదప, అల్లమ ప్రభువు అక్కమహాదేవిని గాంచి, "నీ వొసగిన యుత్తరములకు మెచ్చవచ్చును. నీవు నిష్కళంక చరిత్రవు. నీ వచ్చిన పని పూర్తియైనది. నీ విటనుండి కదలి, తూర్పు దిక్కుగా పయనింతువేని 'శ్రీశైల' మను పర్వత రాజము గోచరించును దాని లోయ యందొకచో కదళీ వనము గలదు, నీ వందు చేరి, ధ్యానమగ్నవై, యీ దేహమును వీడి శ్రీ చెన్న మల్లికార్జునుని చేరు" మని యాశీర్వదించెను.

అందులకు అక్కమహాదేవి సంతసించి, ప్రభువునకు సాష్టాంగ మెరగి, శివ శరణుల సెలవు గైకొని, కల్యాణ పట్టణము వీడి, శ్రీశైలము త్రోవ పట్టెను.

అట్లామె పయనించి పయనించి, శ్రీనగము జేరి, అందు వేంచేసియున్న మల్లికార్జునుని పాదారవిందములకు భక్తితో ప్రణమిల్లి, ఆ పరమేశ్వరుని పెక్కు తెఱగుల కీర్తించుచు నచ్చోట మూడు దినములు గడపెను.

అంత నామె దైవాజ్ఞచే నచ్చోటు విడిచి, కదళీవనము జేరి, యందుసమాధి నిష్ఠనుండి, పాంచభౌతిక దేహమును వీడి పరమేశ్వరునిలో లీనమయ్యెను.

ఆహా ! ఏమి యామె పవిత్ర చరిత్ర! అట్టి భక్తురాండ్ర యునికిచే భారతావని పునీతమైనది.

సర్వేజనా స్సుఖినో భవంతు

జూపిటర్ ప్రింటింగ్ ప్రెస్, గుంటూరు-2. ఫోన్ : 21907